యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద



వివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న లక్నో అడిషనల్ డీజీ సత్యనారాయణ





పిల్లవానిపాలెంలో భక్తులనుద్దేశించి మాట్లాడుతున్న కమలానంద భారతి

నర్సీపట్నం: సమాజం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే విద్యతోనే సాధ్యపడుతుందని ఉత్తర ప్రదేశ్‌కు చెందిన సీబీసీఐడీ అడిషనల్ డీజీ కిల్లాడ సత్యనారాయణ అన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నర్సీపట్నం గ్రంథాలయంలో శుక్రవారం వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయానికి విలువైన పుస్తకాలు, గ్రూప్–1,2 స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారిస్తే లక్ష్యాలను సాధించవచ్చని చెప్పారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రంథాలయాధికారి దయమంతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'మేలుకొలుపుల'' మహా సమ్మేళనం

రావికమతం: పలు మండలాల మేలుకొలుపు బృందాల మహా సమ్మేళనాన్ని పిల్లవానిపాలెంలో శుక్రవారం నిర్వహించారు. సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా భజనలు చేశారు. గన్నవరం భువనేశ్వరి దేవి పీఠం నిర్వాహకులు కమలానంద భారతి స్వామి సనాతన ధర్మం గూర్చి వివరించారు. ప్రపంచ దేశాలకు హైందవ ధర్మం గూర్చి చాటి చెప్పిన ఘనత యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానందకే దక్కిందన్నారు.

రాష్ట్రపతి అవార్డు గ్రహీతకు అభినందనలు

కొత్తకోట గ్రామానికి చెందిన రాష్ట్రపతి అవార్డు గ్రహీత కలగర్ల సాహితిని ఉత్తరప్రదేశ్ సీబీసీఐడీ అధికారి కిల్లాడి సత్యనారాయణ శుక్రవారం అభినందించారు. ఆమె ధైర్య సాహసాలు ప్రదర్శించి రాష్ట్రపతి అవార్డు పొందిన విషయాన్ని నర్సీపట్నం గ్రంథాలయంలో వివరించగా ఆయన జ్ఞాపిక అందించి అభినందించారు. యువత సాహితిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.



సాహితిని అభినందిస్తున్న సత్యనారాయణ

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

కె.కోటపాడు: మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. వైస్ ఎంపీపీలు రొంగలి సూర్యనారాయణ, లెక్కల నాగ విజయలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏవో సోమశేఖర్ మాట్లాడుతూ ఇటీవల మిచాంగ్ తుఫాన్ కారణంగా మండలంలో 32 గ్రామాల్లో 128 హెక్టార్లలో పంటకు నష్టం వాటిల్లిందన్నారు. 724 మంది రైతుల వరిపంటకు నష్టం కలిగినట్లు గుర్తించి ప్రభుత్వానికి నివేదించామన్నారు. మండలంలో నాలుగు క్లస్టర్లలో ధాన్యం సేకరణ కేంద్రాలను ప్రారంభించామన్నారు. సూదివలస ఎంపీటీసీ వర్రి రామునాయుడు మాట్లాడుతూ చెరువులకు సంబంధించి సాగునీటి కాలువలు ఆక్రమణలకు గురవుతున్నాయని ఆరోపించారు. ఇరిగేషన్ అధికారులు వీటిపై చర్యలను తీసుకోవాలని కోరారు. రాయితీపై పాడి రైతులకు సమీకృత దాణా అందిస్తున్నట్లు కొరువాడ పశువైద్యాధికారి సిహెచ్.వై.నాయుడు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, తహసీల్దార్ జె.రమేష్‌బాబు, వెలుగు ఏపీఎం వెంకటలక్ష్మి, ఎలక్ట్రికల్ ఏఈ చంద్రశేఖర్, హౌసింగ్ ఏఈ నాయుడు ఎంపీటీసీ, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

ఎమ్మెల్యే గణేష్ దంపతులకు శ్రీరామ అక్షింతలు



ఎమ్మెల్యే గణేష్ దంపతులకు శ్రీరామ అంక్షితలను అందజేస్తున్న వీహెచ్‌పీ ప్రతినిధులు

నర్సీపట్నం: ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, కళావతి దంపతులకు అయోధ్య శ్రీరామ అక్షింతలను వీహెచ్‌పీ ప్రతినిధులు శుక్రవారం అందజేశారు. ఈనెల 22న అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేయాలని కోరారు.

పాడి రైతుల ఆర్థికాభివృద్ధిపై దృష్టి

- ఉమ్మడి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ డీడీ రామ్మోహన్‌రావు

నాతవరం: పాడి రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఉమ్మడి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ డిప్యూటీ డైరెక్టరు రామ్మోహన్‌రావు తెలిపారు. మండలంలోని శృంగవరంలో శుక్రవారం లేగ దూడల ప్రదర్శన నిర్వహించారు. లేగ దూడలను బాగా పెంచిన రైతులకు ఈ ప్రదర్శనలో ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఈఏడాది లేగ దూడలు ప్రదర్శనలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం రూ.3లక్షలు విడుదల చేసిందన్నారు. ఇంతవరకు 18 ప్రదర్శనలు నిర్వహించామని, మిగతావి ఫిబ్రవరి నెలాఖరులోగా పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. వైఎస్సార్ పశుబీమా కోసం పభుత్వం రూ.33 లక్షలు విడుదల చేసిందని తెలిపారు. ఈ పథకంపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్టు చెప్పారు. అనకాపల్లి జిల్లాలో 4వేల ఇంజక్షన్లు వేయాలన్నది లక్ష్యం కాగా, ఇంతవరకు 2,200 పైగా వేశామన్నారు. ప్రతి మండలంలో 30 నుంచి 40వరకు ఆడ పెయ్యిలు జన్మించినట్టు చెప్పారు. పాయకరావుపేట పశుసంవర్ధకశాఖ ఏడీ శ్రీనివాసరావు, నాతవరం శృంగవరం పశువైద్యాధికారులు మోక్షారెడ్డి శరణ్య, శృంగవరం వైఎస్సార్‌సీపీ నాయకుడు కాళ్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



పాడి రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తున్న డీడీ రామ్మోహన్‌రావు, ఏడీ శ్రీనివాసరావు

17న అవగాహన సదస్సు

రాజమహేంద్రవరం రూరల్: రాజమహేంద్రవరం, విశాఖపట్నంలో గల తిరుమల విద్యాసంస్థలలో ఐదు నుంచి 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఈనెల 17వ తేదీ ఉదయం 10 గంటలకు ఐఐటీ అండ్ మెడికల్ ఫౌండేషన్‌పై అవగాహన సదస్సు జరుగుతుందని ఆ సంస్థ చైర్మన్ నున్న తిరుమలరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు హాజరుకావాలనుకొనే తల్లిదండ్రులు, విద్యార్థులు రాజమహేంద్రవరం క్యాంపస్ కోసం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.తిరుమల ఈడీయూ.కామ్ వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. విశాఖపట్నం క్యాంపస్‌లో జరిగే సదస్సుకు హాజరు కావాలనుకొనేవారు ఆ క్యాంపస్‌లో అదే తేదీన నేరుగా సంప్రదించవచ్చన్నారు. 2023లో ఐఐటీ/ఎన్ఐటీ/ఐఐఐటీ/బిట్స్‌లలో 646 మంది విద్యార్థులు సీట్లు సాధించారని, ఎంబీబీఎస్‌లో సీట్లు సాధించిన 233 మందిలో 14మంది ఎయిమ్స్‌లో సీట్లు సాధించారన్నారు.

70 కిలోల గంజాయి స్వాధీనం

మాడుగుల రూరల్: మండలంలో ముకుందపురం పెట్రోల్ బంకు వద్ద 70 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్టు స్థానిక ఎస్‌ఐ పి.దామోదరనాయుడు తెలిపారు. బంకు వద్ద శుక్రవారం వాహనాలు తనిఖీ చేసినట్టు చెప్పారు. పాడేరు నుంచి చోడవరం వైపు వస్తున్న కారును తనిఖీ చేయగా గంజాయి బయటపడినట్టు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం పనసపుట్టు గ్రామానికి చెందిన నిందితుడు జనం జగన్నాథం(40)ను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్టు చెప్పారు. నిందితుడిని నుంచి గంజాయి, కారు, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

ఖండివరంలో వ్యవసాయ స్టాళ్ల ప్రదర్శన



స్టాళ్లను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

చీడికాడ: కృషి విజ్ఞాన కేంద్రం (కొండెంపూడి) ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల(నైరా), కింజారపు ఎర్రంనాయుడు వ్యవసాయ కళాశాల(ఎచ్చెర్ల) సంయుక్తంగా శుక్రవారం ఖండివరంలో రైతు సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా అనకాపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం ఎ.డి.ఆర్ డాక్టర్ పి.వి.కె. జగన్నాథరావు, నైరా కళాశాల అసోసియేషన్ డీన్ జి. జోగినాయుడు, కె. మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వ్యవసాయ నమూనాలను పరిశీలించారు. చోడవరం డివిజన్ వ్యవసాయ శాఖ ఏడీఏ రవీంద్రనాథ్, ఎంపీపీ కురచా జయమ్మ, సర్పంచ్ శీరం రెడ్డి లక్ష్మి, కె.వి.కె శాస్త్రవేత్త రాజ్‌కుమార్, ఎస్. కిశోర్ కుమార్, సత్తిబాబు, సౌజన్య, స్రవంతి, రామునాయుడు, రాజేష్ పాల్గొన్నారు.

సన్న,చిన్నకారు రైతులను ఆదుకుంటాం

- ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



రైతులకు మోటార్లను అందిస్తున్న విప్ ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జలకళ పథకంలో రైతులకు ఉచితంగా అందిస్తున్న పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. శుక్రవారం బుచ్చెయ్యపేటలో ఏడుగురు రైతులకు మంజూరైన మోటార్లు, విద్యుత్ పరికరాలను ఆయన పంపిణీ చేశారు. చిన్న, సన్నకారు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం జలకళ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. రూపాయి ఖర్చు లేకుండా రైతుకు ఉచితంగా పొలంలో బోరు కోసి మోటారు, విద్యుత్ కనెక్షన్ అందించి సాగు నీరు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు జోగా కొండబాబు, సర్పంచ్‌లు, నాయకులు పెదిరెడ్ల మాణిక్యం, అమ్మునాయుడు, సాయం రమేష్, సుంకరి గాంధీ, సీరా అర్జున, పాతాళ సత్తిబాబు, జెర్రిపోతుల రామారావు, శ్రీను, ఎంపీడీవో సువర్ణ రాజు, ఏపీవో మురళి పాల్గొన్నారు.

బెదిరింపులకు భయపడేది లేదు

- ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్
- గంజాయి వ్యాపారులు, అయ్యన్న పాత్రుడిపై పోలీసులకు ఫిర్యాదు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం: ఎవరెన్ని బెదిరింపులకు పాల్పడినా భయపడేది లేదని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా ప్రతినిధులను బెదిరిస్తున్న గంజాయి వ్యాపారులు, అయ్యన్నపాత్రుడిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ మేరకు టౌన్ పోలీసులకు ఆయన శుక్రవారం ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. పోలీసులు తలుచుకుంటే ఫుట్‌బాల్ ఆడతారన్న విషయాన్ని టీడీపీ నాయకుడు చింతకాయల అయ్యన్నపాత్రుడు గుర్తించుకోవాలని తెలిపారు. టీడీపీ నాయకుల ఇళ్లల్లో సోదాలు చేస్తే గంజాయి నిల్వలు బయటపడతాయని చెప్పారు. గంజాయి వ్యాపారంతో పడగలెత్తిన టీడీపీ నాయకులు మా పార్టీ సోషల్ మీడియా వారిని బెదిరిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని దోచుకున్న దొంగలు అయ్యన్న, చంద్రబాబు అని విమర్శించారు. అధికారంలోకి వస్తే పోలీసులను ఫుట్‌బాల్ ఆడతానని అంటున్నావు...పోలీసులు తలుచుకుంటే నిన్ను ఇప్పుడే ఫుట్‌బాల్ ఆడతారని అయ్యన్న పాత్రుడిని హెచ్చరించారు. 1989, 90లలో రౌడీయిజం చేసినట్టు ఇప్పుడు చెల్లదన్నారు. మాపార్టీ నాయకుల మీద దౌర్జన్యం చేస్తే సహించబోమని హెచ్చరించారు. అభివృద్ధి పనుల మీద స్టే తెచ్చారని, ఆ విషయాన్ని డైవర్ట్ చేయడం కోసం అయ్యన్నపాత్రుడు ఇలాంటి వేషాలు వేస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇళ్లలో గంజాయి నిల్వలు ఉన్నాయన్నారు. వారి ఇళ్లను పోలీసులు సోదాలు చేయాలన్నారు. మూడు నెలల్లో అధికారంలోకి వస్తామని నీ ఇంటి గోడ మీద రాసుకో..30 ఏళ్లు అయినా టీడీపీకి అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదని ఆయన అయ్యన్న పాత్రుడిని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఉన్నారు.

మేలుజాతి పశువులతో అధిక పాల దిగుబడి

- విశాఖ డెయిరీ డైరెక్టర్ పిళ్లా రమాకుమారి



మాట్లాడుతున్న విశాఖ డెయిరీ డైరెక్టర్ పిళ్లా రమాకుమారి

మాడుగుల రూరల్: మేలుజాతి పశువుల పెంపకంతో అధిక పాల దిగుబడి సాధించవచ్చునని విశాఖ డెయిరీ డైరెక్టర్, యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి అన్నారు. కె.జె.పురం పాలసొసైటీ ఆవరణలో శుక్రవారం ఉదయం రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డెయిరీ పశుదాణాతో పాలు శాతం పెరుగుతుందన్నారు. పాడి రైతులకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, ఏడాదికి ఐదు వేల లీటర్ల పాలు పోసే రైతులకు పశువుల షెడ్డుల నిర్మాణానికి ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ముందుగా డెయిరీ మాజీ చైర్మన్ దివంగత ఆడారి తులసీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంతోషిమాత అమ్మవారిని రమాకుమారి దర్శించుకున్నారు. పాల సొసైటీ అధ్యక్షుడు యల్లపు వెంకట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో డెయిరీ డైరెక్టరు శీరంరెడ్డి సూర్యనారాయణ, సర్పంచ్ జామి రమణబాబు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి కాళ్ల రాము, ఏఎంసీ డైరెక్టర్ భీశెట్టి జగ్గప్పారావు, మాజీ అధ్యక్షుడు కాళ్ల అప్పలనాయుడు, మళ్ల కన్నబాబు, కాళ్ల అమ్మతల్లినాయుడు, డెయిరీ ఏరియా మేనేజర్ గుల్లిపల్లి రాము, సూపర్‌వైజర్ రాపేట సన్యాసిరావు, పాల సొసైటీ కార్యదర్శి బొడ్డేడ ప్రసాదు, ఏపీజీవీబీ మేనేజర్ సాయి సుధాకర్, సిబ్బంది బి. జగ్గారావు, తనకాల అప్పారావు పాల్గొన్నారు.

150 మందికిపైగా బైండోవర్

నాతవరం: పండగలతోపాటు ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రశాంత వాతావరణం కల్పించడం కోసం ఇంతవరకు 150 మంది పైగా బైండోవర్ చేశామని ఎస్‌ఐ రామారావు శుక్రవారం తెలిపారు. మండలంలోని 31 పంచాయతీల్లో వివిధ తగాదాల్లో ఉన్న 150 మందికిపైగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో హాజరు పరిచామన్నారు. వీరంతా ఆర్నెల్లలోపు నిబంధనలు ఉల్లంఘించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే రూ.లక్ష జరిమానాతోపాటు జైలుకు పంపిస్తామన్నారు. నేరచరిత్ర కలిగిన 31 మందిలో ఆరుగురు రౌడీషీటర్లు ఉన్నారన్నారు. వీరి కదలికపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు.

సూర్యోదయానికి ముందే ఇంటి వద్దకు పింఛన్

- 'గడపగడప'కు కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడితో పింఛన్‌దారులు



వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న డిప్యూటీ సీఎం బూడి

దేవరాపల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలతో దర్జాగా బతుకుతున్నామని, ప్రతి నెలా ఒకటో తేదీన సూర్యోదయం కాకముందే ఇంటి తలుపు తట్టి పింఛన్ సొమ్ము అందిస్తున్నారని వృద్ధాప్య పింఛన్‌దారులు గొర్లి మహలక్ష్మి, దమ్ము అక్కమ్మ ఆనందం వ్యక్తం చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దేవరాపల్లిలో ఇంటింటికీ వెళ్లిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ఎదుట పై విధంగా వారు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి బుక్‌లెట్‌ను అందజేశారు. తన వద్ద ప్రస్తావించిన పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, జేసీఎస్ మండల కన్వీనర్ కె.వి.రమణ, వాలేటి నాగరాజు, గాలి సూర్యలక్ష్మి, వేచలపు వాణి, గండిపడాల అప్పలరాజు, రాంబాబు పాల్గొన్నారు.

అవంతిలో సంక్రాంతి సంబరాలు



సంక్రాంతి సంబరాల్లో విద్యార్థులు, అధ్యాపకులు

మాకవరపాలెం: అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భోగి మంటలు, డూడూబసవన్నలు, హరిదాసు కీర్తనలతో కళాశాల ఆవరణ శుక్రవారం సందడిగా మారింది. సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థినులు ఎంతో ఉత్సాహంతో రంగవల్లికలు వేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్ మోహన్‌రావు, ఏవో డానియల్‌రాజ్ పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యమే సీఎం జగన్ లక్ష్యం



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైస్ ఎంపీపీ రాజారామ్

మాడుగుల: గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా సీఎం జగన్ పని చేస్తున్నారని వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల సమావేశ మందిరంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బందికి ఒక్క రోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 2024-25 ఆర్థిక సంవత్సరం అభివృద్ధిపై సమీక్షించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో మీనాకుమారి పాల్గొన్నారు.

వెయ్యి లీటర్ల పులుపు, పరికరాలు ధ్వంసం



పులుపు, నిల్వ చేసే డ్రమ్ములతో రావికమతం పోలీసులు

రావికమతం: కుముందానిపేట గ్రామ శివారు తోటల్లో సారా తయారీ స్థావరంపై స్థానిక పోలీసులు శుక్రవారం దాడి చేసి, వెయ్యి లీటర్ల పులుపు, పరికరాలు ధ్వంసం చేశారు. గ్రామంలో పెద్ద ఎత్తున సారా తయారీకి ఏర్పాట్లు జరుగుతున్నాయని ముందస్తు సమాచారం అందడంతో ఎస్‌ఐ ఉమామహేశ్వరరావు సిబ్బందితో కలిసిదాడులు చేశారు. సారా తయారీకి సిద్ధంగా ఉన్న పులుపు, తయారీకి ఉపయోగించేందుకు డ్రమ్ములను,పరికరాలను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు.

సారా తయారీ స్థావరాలపై దాడులు

రోలుగుంట: సారా తయారీ స్థావరాలపై స్థానిక ఎస్‌ఐ ఎల్.సురేష్ సిబ్బందితో కలసి శుక్రవారం దాడి చేశారు. పలు పొలం పాకల వద్ద ఉన్న 1200 లీటర్ల పులుపును ధ్వంసం చేసినట్టు ఆయన చెప్పారు.



వ్యాపార, వైద్య, విద్యా కేంద్రంగా చోడవరం

చోడవరం: ఇటు మైదాన గ్రామాలు, అటు గిరిజన ప్రాంతానికి ప్రధాన కేంద్రమైన చోడవరం పట్టణం అభివృద్ధి దిశగా పయనిస్తోంది. విశాఖ నగరంతో పాటు అనకాపల్లి, నర్సీపట్నం, మాడుగుల, పాడేరు నియోజకవర్గాలకు కేంద్ర బిందువుగా ఉండటంతో ఇటీవల కాలంలో వర్తక, వాణిజ్య పరంగా విస్తరిస్తోంది. ఆయా ప్రాంతాలకు సునాయాసంగా చేరుకునేందుకు రవాణా సౌకర్యం కలిగి ఉండటంతో చిరువ్యాపారుల నుంచి కార్పొరేట్ సంస్థల వరకు వ్యాపార దుకాణాలు వెలుస్తున్నాయి. ఇవి కొనుగోలు, అమ్మకాలతో నిత్యం రద్దీగా ఉంటున్నాయి. రియల్ ఎస్టేట్, బంగారు, వెండి ఆభరణాలు, ఫర్నీచర్, దుస్తులు, పెయింట్స్, భవన నిర్మాణ సామగ్రి, ఫ్యాన్సీ, ప్లాస్టిక్, తదితర అన్ని రకాల వస్తువులు ఇక్కడ దొరుకుతున్నాయి. ట్రెండ్స్, జీ మార్ట్‌తోపాటు అనేక సూపర్ బజార్లు సైతం ఇక్కడ తమ వ్యాపారాన్ని విస్తరించాయి. మరో పక్క సంజీవని, శ్రీసాయిలక్ష్మీ నర్సింగ్‌హోమ్, అభయ్‌ఆరోగ్య వంటి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు ఆధునిక వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చాయి. వీటి ద్వారా 24 గంటలపాటు కార్పొరేట్ వైద్యం పూర్తిస్థాయిలో అందుతోంది. విద్యాపరంగా ప్రభుత్వ డిగ్రీ, పీజీ, పాలిటెక్నికల్ కాలేజీలు, బీఈడీ, ఎంబీఏ, టీటీసీ విభాగాలతో ప్రైవేటు ఉన్నత కాలేజీలు వెలిశాయి. వీటితో చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోంది. ఈ విధంగా దినదినాభివృద్ధి చెందుతూ ఇప్పుడు జిల్లాలో మిగతా పట్టణాలకు దీటుగా నిలుస్తోంది.


చోడవరం పట్టణం





హోమియోపతికి కేరాఫ్..ఉదయ్ హోమియోకేర్..

సంతానం లేమితో బాధపడే వారికి ఉదయ్ హోమియో కేర్ ఒక వరం. ఎంతోకాలంగా మందులు వాడుతున్నా తగ్గని మొండి వ్యాధులైన సోరియాసిస్, బొల్లి మచ్చలకు చక్కటి వైద్యం లభించును. ఆపరేషన్ లేకుండా కిడ్నీలో రాళ్లు, ట్రాన్సిల్స్, పైల్స్, ఫిస్టులా వంటి వాటికి హోమియో వైద్యం సంజీవనిలా ఉపయోగపడుతుంది. కీళ్ల నొప్పులు, స్త్రీ సంబంధిత వ్యాధులతో బాధపడే వారికి తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తున్నామని డాక్టర్ ఉదయ్ భాస్కర్ తెలియజేశారు.


డాక్టర్ ఆర్. ఉదయ్ భాస్కరరావు

దూసుకుపోతున్న సాయిదుర్గ ఎస్టేట్స్..

రాజమహేంద్రవరానికి చెందిన సాయిదుర్గ ఎస్టేట్స్ నిర్మాణ రంగంలో దూసుకుపోతోంది. రియల్ ఎస్టేట్ రంగంలో 25 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో అనేక వెంచర్స్ పూర్తి చేసి, ఇటీవల నర్సీపట్నం సమీపంలోని అప్పన్నదొరపాలెం మెయిన్ రోడ్డుకు ఆనుకొని కొత్తగా వెంచర్ ఏర్పాటు చేశారు. ఈ వెంచర్ వీఎంఆర్డీఏ అప్రూవల్ చేయబడిన లేఅవుట్, బిగ్గెస్ట్ గేటు కమ్యూనిటీతో నిర్మాణం చేస్తున్నారు. ఇందులో ప్రీమియం హౌస్స్, విల్లాస్ తక్కువ రేట్లకే అందుబాటులో ఉన్నాయని మేనేజింగ్ డైరెక్టర్ బెజవాడ హరే రామకృష్ణ తెలిపారు.


బెజవాడ హరే రామకృష్ణ (మేనేజింగ్ డైరెక్టర్)





శ్రీకర్ స్కాన్స్ డయాగ్నొస్టిక్స్ సెంటర్...

ఆరోగ్య పరీక్షలకు సంబంధించి స్కానింగ్‌కు విశాఖపట్నం వెళ్లాల్సి ఉండేది. శ్రీకర్ స్కాన్స్ డయాగ్నొస్టిక్స్ సెంటర్ 2018లో ప్రారంభించిన తర్వాత అన్ని రకాల స్కానింగ్స్ అందుబాటులోకి వచ్చాయి. నర్సీపట్నంలో ఏకైక స్కానింగ్ సెంటర్ కావటం విశేషం. ఎక్స్‌రై బేసిక్ ల్యాబ్‌తో ప్రారంభమైన శ్రీకర్ స్కాన్స్ 2020లో సీస్కాన్, 2023లో ఎంఆర్ఐ, త్రీడీ, ఫోర్‌డీ, ఆల్ జాయింట్స్, బ్రెయిన్, బ్రెస్ట్ క్యాన్సర్ స్కానింగ్, డెంటల్ ఎక్స్‌రై స్కానింగ్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చామని డాక్టర్ మహేష్ తెలియజేశారు.


డాక్టర్. డి.మహేష్



టాపర్స్‌కు కేరాఫ్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ కళాశాల..

కార్పొరేట్ కళాశాలకు దీటుగా నర్సీపట్నంలో దశాబ్దాల కాలం నుంచి శ్రీసాయి విద్యా సంస్థల వారి డాక్టర్ రాజేంద్రప్రసాద్ కళాశాల రూపుదిద్దుకుంది. ఇంటర్ ఎంపీసీ, బైపీసీలో 2016 నుంచి ఏటా టౌన్ ఫస్టులు అందిస్తూ, 2023 ఇంటర్ ఫలితాల్లో బైపీసీలో స్టేట్ ఫస్ట్, ఎంపీసీలో స్టేట్ సెకెండ్ సాధించింది. ఎంసెట్ తరహాలో పుదుచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలో 5వ ర్యాంకు, నీట్‌లో రెండు సీట్లు సాధించారు. ఐఐటీ మెయిన్స్, ఎంసెట్, నీట్ కోచింగ్‌లో ప్రత్యేక తర్ఫీదు ఇస్తూ, విద్యార్థుల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తున్నామని కరస్పాండెంట్ పి.నాగరాజు, డైరెక్టర్ ఎ.గోపాలరావు తెలిపారు.


ఎ.గోపాల్, డైరెక్టర్, ప్రిన్సిపాల్,


పి.నాగరాజు (కరస్పాండెంట్)



సాయి వెంకట నర్సింగ్ హోమ్‌లో అత్యుత్తమమైన వైద్య సేవలు..

నర్సీపట్నంలో యూనియన్ బ్యాంక్ ఎదురుగా సాయి వెంకట నర్సింగ్ హోమ్‌లో అన్ని రకాల జనరల్ వైద్య సేవలు అందిస్తున్నారు. సొంతూరులో ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో నర్సింగ్ హోమ్‌ను అందుబాటులోకి తీసువచ్చారు. తక్కువ ఫీజుతో వైద్య సేవలందిస్తున్నారు. జనరల్ ఆరోగ్య సమస్యలతో పాటు అన్ని రకాల ఆపరేషన్లు చేస్తున్నారు. సుఖ ప్రసవ సేవలను అలవాటు చేయాలనే ఉద్దేశంతో ఆపరేషన్స్ లేకుండా సాధారణ ప్రసవం చేయిస్తున్నామని వైద్యులు ఎ.జె.ఎన్.ప్రసాద్, కె.చేతన తెలియజేశారు.


డాక్టర్ ఎ.జె.ఎన్.ప్రసాద్, డాక్టర్ కె.చేతన



నమ్మకానికి.. నాణ్యతకు మారు పేరు నాయుడు జ్యూయలర్స్..

మల్టీమాల్స్ తరహాలో నర్సీపట్నంలో నాయుడు జ్యూయలర్స్ రూపుదిద్దుకుంది. పట్టణ నడిబొడ్డులో దశాబ్దాల కింద చిన్న షాపుతో ప్రారంభించిన వ్యాపారం నేడు మల్టీమాల్ స్థాయికి తీసుకువచ్చారు. శుభకార్యాలకు, పండగలకు గుర్తుకు వచ్చేది న్యాయుడు జ్యూయలర్స్ మాత్రమే. గ్రామీణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా కస్టమర్లను ఆకట్టుకునేందుకు అనేక మోడల్స్ అందిస్తున్నామని మాల్ అధినేత గోవింద్ తెలియజేశారు.







ఘనంగా వివేకానంద జయంతి

కె.కోటపాడు: యువత సేవా మార్గాన్ని అలవర్చుకోవాలని ఆచార్య నన్నయ్య యూనివర్సిటీ పూర్వ వైస్ చాన్సలర్ ముర్రు ముత్యాలనాయుడు అన్నారు. స్థానిక ప్రైవేటు పాఠశాలలో శుక్రవారం వివేకానంద జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వివేకానంద బోధనలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో అయ్యన్న విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ ఎస్.కె.ఖాసిమ్ పాల్గొన్నారు.

గొలుగొండ: పాత కృష్ణదేవిపేట, ఏఎల్‌పురం గ్రామాల్లో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు. ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలతో యువకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేదలకు రొట్టెలు పంచిపెట్టారు.


వివేకానంద విగ్రహానికి పూలమాల పూర్వ వీసీ ముత్యాలనాయుడు





